## గండి పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన దేవీపట్నం మండల టిడిపి నాయకులు.

సామాన్యుడి అస్త్రం దేవిపట్నం.

పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురి అగుచున్న అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో గల స్వయంభూ మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయంను ప్రాజెక్ట్ ముంపు బారి నుండి రక్షించి అభివృద్ధి చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసి ప్రభుత్వం జి. వో. జారీ చేసిన నేపధ్యంలో ఈ రోజు గౌరవ జలవనరులు శాఖామాత్యులువారు శ్రీ . నిమ్మల రామానాయుడు గారిని పోలవరం ప్రాజెక్టు ప్రాంత లో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గిరిజనుల మనోభావాలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు , మత విశ్వాసాలు,సంస్కృతి గౌరవించి గిరిజనుల ఆరాధ్య దేవత స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయంను పోలవరం ప్రాజెక్ట్ ముంపు బారి నుండి కాపాడి అభివృద్ధి చేయుటకు జి. ఓ. జారీ చేయడం మన రాష్ట్ర చరిత్రలోనే కాకుండా యావత్ భారతదేశంలోనే గిరిజన సంస్కృతి మౌలిక రూపాల రక్షణలో ఒక రోల్ మోడల్ గా నిలిచిపోనుంది. కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవించి స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయంను పోలవరం ప్రాజెక్టు ముంపు బారినుండి రక్షించి, అభివృద్ధి చేయడం వల్ల మన తరతరాల మత విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు పరిరక్షించబడి స్వయంభూ శ్రీ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉంటాయి.దఇంతటి ప్రతిష్టాత్మక చర్య తీసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ గారికి, గౌరవ జలవనరులు శాఖామాత్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారికి, గౌరవ దేవదాయ ధర్మదాయ శాఖా మాత్యులు శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి గారికి,గౌరవ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కందుల దుర్గేష్ గారికి, ఇతర గౌరవ మంత్రివర్గ సభ్యులకు ,రంపచోడవరం నియోజక గౌరవ ఏం. ఎల్ .ఏ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి మిరియాల శిరీష దేవి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.పోలవరం ప్రాజెక్టు ఇంజనీర్ ఇన్ చీఫ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ నరసింహ మూర్తి గారికి మా ధన్యవాదములు తెలుపుకొంటున్నాము. అలాగే దేవాదాయ ధర్మా దాయ శాఖ, జల వనరులు పోలవరం



ప్రాజెక్ట్ అధికారులకు మా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవాలయ గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ గండి వెంకట లక్ష్మీ కుమార్ దేవీపట్నం టిడిపి మండల అధ్యక్షులు గోల చంటిబాబు, ఇందుకూరుపేట సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,కేశవరపు చంద్ర కుమార్ (పండు), నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్న దొర, ఉపాధ్యక్షులు, మండల తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జ్ అడబాల వీరభద్రరావు, సింగరాజు, మేడే బాపన దొర, కొమరం రామకృష్ణ, వీరబాబు, కుటుంబ రెడ్డి, కలుం శ్రీనివాస్ దొర, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాండవులు లేని కురుక్షేత్రం కాదు నాయకత్వం లేని పార్టీ కురుక్షేత్రానికే వెళ్తోంది!

? తెలుగు తమ్ముళ్ల ఆవేదన కన్నీళ్లు కాదు అగ్నిపర్వతం!దసామాన్యుడి అస్త్రం దేవీపట్నం, దేవీపట్నం మండలం ఇందుకూరు పాముగండి. డిఎన్ పాలెం పంచాయతీలో వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని లోతుపాలెం, చాపరాలపల్లి,కొత్త వీధి గ్రామాలకు చెందిన కార్యకర్తలు తీవ్ర మనస్థాపన చెందారని గతంలో వివిధ పదవులు చేసిన,టీడిపి సీనియర్ కార్యకర్తలను పట్టించుకునే నాధుడే లేదని ప్రతిపక్షంలో ఉండగా ఎండనక వాననక గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన పార్టీ జెండా మోసామని పార్టీలో కష్టపడే కార్యకర్తకు విలువ లేకుండా పోయిందని మండల కమిటీలు గాని గ్రామ కమిటీలు గాని ఏ ఒక్క కార్యకర్తకు చెప్పలేదని మమ్మల్ని పట్టించుకునే నాదిడే లేదని తీవ్రంగా ఆరోపించారు.ఇంత దారుణమైన పరిస్థితి ఎప్పుడూ జరగలేదని రాజకీయాల మీద అవగాహన లేని పరిశీలకులను నియమించడం పార్టీ పెద్ద తప్పు చేసిందని వాపోయారు. మండలంలో పార్టీలో ఉంటూ పదవులు అనుభవించి భూ కుంభకోణాలు దొంగ డి పట్టాలు ఫోర్జరీ సంతకాలు చేసి జైలుకు వెళ్లినవారు పార్టీ ఫ్లెక్సీలు చింపిన వారు నియోజకవర్గంలోని ఓటు లేని వారు వాళ్లకు నచ్చిన రాజకీయాలు చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలు చెదురుపోతున్నారని ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన నాటి నుండి కార్యకర్తలుగా ఉన్నవారికి గుర్తింపు లేకుండా పోయిందని తీవ్ర మనస్తాపం చెందారు.మండల, నియోజకవర్గ వ్యవస్థలో ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని,మండలంలో నచ్చిన వారికి ఒకే కుటుంబంలో రెండేసి మూడేసి పదవులు కట్టబెట్టారని పార్టీకి కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తారా లేక నాయకులకు డప్పు కొట్టి జెండా పట్టుకోని వారికి పదవులు ఇస్తారా..? ఒక్క మాటలో చెప్పాలంటే నియోజకవర్గ స్థాయి నుండి మండల స్థాయి వరకు దొంగలు,దొంగలు ఊళ్ళు పంచుకున్న సందంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.ఏది ఏమైనా అధిష్టానం సరి అయిన ఇంటిలిజెన్స్ నివేదిక తెప్పించుకుంటే అప్పటికైనా పార్టీ బాగుంటాదేమోనని వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీలో ఉండి తప్పు చేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారు అని పార్టీలో ఉండి తప్పు చేసిన నాయకుడు చెప్పడం కారెక్టనా.?పార్టీలో తప్పులు చేసి రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించే నాయకులను గానీ కార్యకర్తలను గాని పార్టీ నుంచి తొలగించండి అంతేగాని పార్టీ జెండా మోసే నాయకులను సస్పెండ్ చేస్తే అప్పుడు మీరు చేసే అక్రమాలు,దందాలు మొత్తం బయట పడతాయి.తర్వాత



మీరు చేసే వ్యవహారాలు వల్ల పార్టీ చాలా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అని లోతుపాలెం చాపరాల పల్లి కొత్త వీధి నాయకులు,చవళం రామకృష్ణ దొర (ఎక్స్, ఉప సర్పంచ్ మరియు నీటి సంఘం అధ్యక్షులు),తురం వెంకటరమణ( పీసా సంఘం అధ్యక్షులు),అడ్డపల్లి సత్యనారాయణ(నీటి సంఘం), అడ్డపల్లి రామకృష్ణ(బూత్ కమిటీ అధ్యక్షులు),కుంజం సుజాత, సోదేశ్యామల,సోదే రత్నం, వానపల్లి సత్యనారాయణ,పరద రాజన్న దొర,సోదే సౌజన్య,తుర్రం భీమన్న దొర (బూతు కమిటీ ) కుంజం బాపన దొర సీనియర్ కార్యకర్త, సోదే బాలు దొర సీనియర్ నాయకుడు,తుర్రం నాగేశ్వరరావు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మోక్షిత్ కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమము

**సామాన్యుడి అస్త్రం జనగామదజనగామ అమ్మ క్యాంటీన్** ఎం మోక్షిత్ కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు ఎం రామకృష్ణ కిషోర్ అనూష జనగామ మాతా శిశు ఆసుపత్రి చంపకిల్స్ వద్ద వైద్యం కోసం వచ్చిన మాతృమూర్తులకు ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన ఎం రామ కిషోర్ అనూష కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరు మీ పుట్టినరోజు సందర్భంగా నిలువ నీడలే నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా



నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలు యువత ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్



వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, గునుగంటి నర్సింగరావు, ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్, పల్లె హరీష్ తదితరులు పాల్గొన్నారుల

# 2300 మెగావాట్ల సోలార్, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి సంస్థతో కలిసి రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 2,300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల (1500 మెగావాట్ల సోలార్, 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల) నిర్మాణానికి రాజస్థాన్ ప్రభుత్వ క్యాబినేట్ ఇటీవల ఆమోదం తెలిపిందని రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ని గురువారం కలిసి ఈ మేరకు ఒక లేఖను అందించి ఉమ్మడి విద్యుత్ ప్రాజెక్టులపై చర్చించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తో కలిసి తమ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కోసం ఒప్పందం కుదుర్చుకున్నారని, దీనికి తమ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు. రెండు రాష్ట్రాల విద్యుత్ అవసరాలకు ఈ కొత్త ప్రాజెక్టులు ఎంతో దోహదపడనున్నాయని కనుక వీటిని త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో తమ రాష్ట్ర



ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదాన్ని వెంటనే మంజూరు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా తొలిసారిగా ఇతర రాష్ట్రమైన రాజస్థాన్ ఒప్పందం కుదుర్చుకుందని ఈ తరహా లో ఇతర రాష్ట్రాలతో కూడా గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కాలూరామ్, ప్రమోద్ శర్మ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, జీఎం (కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్





**సామాన్యుడి అస్త్రం జనగామ** గాదెపాక విమల పుట్టినరోజు సందర్భంగా కుమారుడు గాదెపాక అంబేద్కర్ గారు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ నిర్వహించి ఘనంగా తమ తల్లి జన్మదిన వేడుకలు జరిపించారు అన్ని దానాల్లో గొప్పది అన్నదానం ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న గార్దెపాక విమల కి అమ్మ ఫౌండేషన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు నిరుపేదలకు ఒక పూట ఆకలి తీర్చాలని ఉండటానికి నీడ కట్టుకోవడానికి బట్ట ప్రతి ఒక్క మానవునికి అందేలా మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు మీమే గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత ఏకతాటిపై సామాజిక సేవా కార్యక్రమాలపై ముందుకు వచ్చి నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు ,గునిగంటి నర్సింగరావు ఎండి అప్రోచ్ ఎండి యాకూబ్, పల్లె హరీష్ , తదితరులు పాల్గొన్నారు

## తీర్లాపురంలో సిపిఎం అభ్యర్థులు విస్తృత ప్రచారం

తిర్లాపురం గ్రామానికి రేషన్ షాప్ తెప్పిస్తా

పార్టీలకు అతీతంగా నీతివంతమైన పాలన అందిస్తా

సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మడి వందన.(ఎమ్మెస్సీ బోటనీ)



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు మండల పరిధిలోని తిర్లాపురం గ్రామపంచాయతీలో గురువారం సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మడి వందన (ఎమ్మెస్సీ బోటనీ) విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి మడి వందన మాట్లాడుతూ ఎమ్మెస్సీ బోటనీ చదువుకున్న విద్యావంతురాలినైనా నాకు ఓటు వేసి గెలిపిస్తే తిర్లాపురం గ్రామంలో ప్రజలకు రేషన్ షాపును ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో రేషన్ షాపు లేకపోవడం వలన ప్రజలు రామానుజవరం 3 కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకునే దుస్థితి ఉందని అన్నారు. గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ గ్రూప్స్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామపంచాయతీలో ప్రజలకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి నా గుర్తు ఫుట్బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలకు అతీతంగా నీతివంతమైన పాలన అందిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మడి నరసింహారావు, నైనారపు నాగేశ్వరరావు,1వ వార్డు అభ్యర్థి సోలం వీరమ్మ, 2వ వార్డు అభ్యర్థి తోలెం సునీత, 3వ వార్డు అభ్యర్థి బిజ్జా సమ్మయ్య, 4వ వార్డు అభ్యర్థి కూరం స్వరూప, 5వ వార్డు అభ్యర్థి బొగ్గం గోపమ్మ, 6వ వార్డు తాటి వసంత, 7వ వార్డు అభ్యర్థి మడి శంకర్, సిపిఎం శాఖ కార్యదర్శి తాటి నరసింహారావు, కూరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతండ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు

టిడిపి బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి దారావత్ కృష్ణ



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం:** ఏన్కూర్ మండలం భద్రతండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి టిడిపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దారావత్ కృష్ణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధిని తన ధ్యేయంగా చేసుకుని ముందుకు సాగుతానని, ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఆర్.ఎం. రామయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాదావత్ బాలాజీ, మాజీ ఎంపీపీ ఆర్.ఎం. వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి బాలాజీతో పాటు మహేష్, మాలోత్ కిషన్, బానోతు జుంకీలాల్, మొగిలి నరసింహారావు, మొగిలి కిట్టయ్య, ఎస్.కె యూనిస్, భూక్య రామచంద్రు, వాంకుడోత్ లక్ష్మి, మాలోతు లక్ష్మి, మాలోతు బిక్ర, బాదావత్తు శాంతి, బాదావత్ బాలు, బాదావత్తు నాగేశ్వరరావు, ధరావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

